

## గజ వాహనంపై సార్వభౌమునిగా చెన్నకేశవ స్వామి


2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 22 మంగళవారం సంపుటి : 29 సంచిక : 92

# నేత్రపర్వంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- పరిష్ఠ బందోబస్తు నడుమ పురవీధుల్లో విహరించిన చెన్నకేశవ స్వామి
- రథోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యేలు దామచర్ల, కందుల, మాజీ ఎమ్మెల్యే అన్నా











అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 21): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత కీలకమైన ఘట్టం రథోత్సవం సోమవారం సాయంత్రం లక్షలాది భక్తుల జయజయధ్వానాల నడుమ, నేత్రపర్వంగా, నయనానందకరంగా, అంగరంగ వైభవంగా సాగింది. స్వామివారి ఉత్సవ మూర్తులను మేర తాళాలతో ఆలయం నుండి రథం వద్దకు తీసుకువచ్చి, బలిహరణం వంటి కైంకర్యాలు పూర్తయిన తర్వాత జయ జయద్వానాల నడుమ ఉత్సవమూర్తులను రథంపై కి చేర్చారు. ఉభయదారులు,ప్రత్యేక ఆహ్వానితుల పూజలు చేసిన అనంతరం, దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారికి హారతులు ఇచ్చి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవస్థానం ఈవో గొలమారు శ్రీనివాస్ రెడ్డి పచ్చ జెండా ఊపడం తో రథం ముందుకు సాగింది. నాలుగు మాడ వీధుల్లో లక్షలాదిమంది భక్తుల గోవింద నామస్మరణ నడుమ స్వామివారి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్,

2లో

# ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్...!

- విచ్చలవిడిగా బెల్టు షాపులు...
- నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగులు ఏర్పాటు
- ఫిర్యాదు చేసిన భాజపా నాయకులు...



అగ్నిన్యూస్, యర్రగొండపాలెం(ఏప్రిల్21): మండలంలోని ఎక్సైజ్ శాఖ పరిధిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక ఎక్సైజ్ అధికారులకు దక్కిందని, పద్ధతులు మార్చుకోవాలని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించవద్దని

2లో

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో

# పనిచేస్తు అభివృద్ధి కి పాటుపడాలి

– ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



అగ్నిన్యూస్, తర్లుపాడు(ఏప్రిల్21): మండల కేంద్రమైన తర్లుపాడు మండల పరిషత్ కార్యాలయం లోని మండల పరిషత్ అధికారులతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లో

2లో

## గజ వాహనంపై సార్వభౌమునిగా చెన్నకేశవ స్వామి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 21): శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే ఈ ఉత్సవాల్లో రోజుకో వాహనంపై స్వామి భక్తులకు దర్శనమిస్తున్నారు. సోమవారం పదవ రోజు గజవాహనం పై శ్రీ సార్వభౌమ అలంకారంలో చెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో విహరిస్తున్న చెన్నకేశవస్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు పూజాదికాలు నిర్వహించగా,ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం,ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి, సభ్యులు ఆలంపల్లి శ్రీనివాస్, బొంతల సుధీర్, ఆలంపల్లి ప్రదీప్, సముద్రాల రమేష్ తదితరులు కార్యక్రమం పర్యవేక్షించారు.

## నేత్రపర్వంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

మొదటి పేజి తరువాయి

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు అన్నా రాంబాబు తదితరులు రథోత్సవంలోపాల్గొన్నారు. దామచర్ల, కందుల నారాయణరెడ్డి కొద్దిసేపు రథోత్సవంలో తిరిగి భక్తులను పలకరించగా, అన్నా రాంబాబు చివరి వరకు రథోత్సవం లో పాల్గొని, భక్తులతో కలిసి ఉత్సవాన్ని తిలకించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, మంత్రి లోకేష్ ఓయస్డి ఆవుల వెంకట రమణ, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, ఆలంపల్లి శ్రీనివాసులు, బొంతల సుధీర్, ఆలంపల్లి ప్రవీణ్, కందుల రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు. మార్కాపురం డిఎస్పీ నాగరాజు నేతృత్వంలో సిఐ సుబ్బారావు పర్యవేక్షణలో కంభం, గిద్దలూరు సిఐలు, మార్కాపురం ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్ రావు, అంకమ్మరావు తదితరులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్...!

మొదటి పేజి తరువాయి

స్థానిక భాజపా నాయకులు అన్నారు. సోమవారం మండలంలో జరుగుతున్న బెల్ట్ షాపుల ఏర్పాటు, వైన్ షాపులు వద్ద అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన సిట్టింగ్ లపై భాజపా నాయకులు ఫిర్యాదు చేశారు. స్థానిక సీఐ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బెల్ట్ షాపుల ఏర్పాటు కేవలం ఎర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని జరుగుతుందన్నారు. బెల్ట్ షాపుల ఏర్పాటుకు ఘర్షణలు చెలరేగడం దాడులు చేసుకునే అంత పరిస్థితులు రావడానికి కారణం కేవలం స్థానిక ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే అన్నారు. సర్కిల్ పరిధిలో ప్రతిచోట బెల్ట్ షాపుల ఏర్పాటుకు లక్షలు వసూలు చేస్తున్న ఘనత ఎక్సైజ్ అధికారులకు మాత్రమే దక్కిందన్నారు. నీరు దొరకని ప్రాంతం ఉందేమో కానీ బెల్ట్ షాపు లేని గ్రామాలు ఎర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో లేవంటే అతిశయోక్తి కాదన్నారు. ప్రతిచోట బడ్డీ బంకులలో వేలం పాటలు పాడి మరి బెడ్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత ఎక్సైజ్ అధికారులకు మాత్రమే చెల్లిందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులు నియంత్రించాలని ఆదేశాలు జారీ చేస్తే స్థానిక ఎక్సైజ్ సీఐ మాత్రం ముడుపులకు లోబడి ప్రతి చోట బెల్టు షాపులను ఏర్పాటు చేశారన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రతి రెస్టారెంట్లలో విచ్చలవిడిగా మద్యమ అమ్మకాలు జరుగుతున్నాయని ప్రతి బాటిల్ పై 50 రూపాయలను అదనంగా వసూలు చేస్తున్నారని అందుకు స్థానిక ఎక్సైజ్ అధికారులకు ముడుపులు వస్తున్నాయని ఆరోపణలు ఉన్నట్లు వారు వివరించారు. ఈ పద్ధతులను ఎక్సైజ్ అధికారులు మానుకోవాలని ఆయన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవంటూ భాజపా నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్థానిక భాజపా నాయకులు పాల్గొన్నారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి  పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తు అభివృద్ధి కి పాటుపడాలి

మొదటి పేజి తరువాయి

వేసవి విడిది అవడంతో గ్రామాల్లో నీటి ఏద్దడి ని అరికట్టెందుకు ఏ ఏ గ్రామాల్లో నీటి కొరత ఉన్నదో తెలపాలని సూచించారు. నీటి బోర్ల మరమ్మత్తులు ఎప్పటికి అప్పుడు చేపట్టాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయము తో కలిసి పనిచేయాలని మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తర్లుపాడు మండలానికి రిలయన్స్ గోబర్ గ్యాస్ కోసం 1200 ఎకరాలు భూమి అవసరం అని గోబర్ గ్యాస్ పరిశ్రమ ద్వారా 2000 మందికి ఉపాధి, 250 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని దీనికి కౌలుకు భూమి ఇచ్చే రైతుకు ఎకరాకు 30వేలు ఇస్తారని తెలిపారు. దీనిపై అందరు దృష్టి సారించి మండల అభివృద్ధికి తోడ్పాటుకుకృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓఆర్డీ సుకుమార్, ఏఓ బుర్రి చంద్రశేఖర్, టైపిస్ట్ రమణ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు,నాగేళ్లముడుపు డిజిటల్ అసిస్టెంట్, మండల నాయకులు పాల్గొన్నారు.



## కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గ దుత్త బాల ఈశ్వరయ్య

### - ఎమ్మెల్యే ముత్తుముల కి కృతజ్ఞతలు తెలిపిన దుత్త

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్21): గిద్దలూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత టిడిపి నాయకులు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా  దుత్తా బాల ఈశ్వరయ్య  నియామకం అయ్యారు. ముత్తుముల అశోక్ రెడ్డి విజయంలో మరియు 25 సంవత్సరాల  తర్వాత గిద్దలూరు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగురువేయుటకు  కృషిచేసిన నిత్య కృషీవలుడు, అనునిత్యం అందరి మన్ననలు పొందుతూ అహర్నిశలు పార్టీ విజయం కోసం కృషి చేసిన సందర్భంగా గిద్దలూరు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా నియమితు లయ్యారు. ఈ సందర్భంగా నాపై ఎంతో నమ్మకం ఉంచి చైర్మన్ గా  పదవి అందించినందుకు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని,  గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన బస్సులను ప్రారంబించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్21):మార్కాపురం డిపోకు చెందిన 2 అల్ట్రా డీలక్స్ బస్సులు, 2 ఎక్స్ప్రెస్ బస్సులను మొత్తంగా 4 నూతన బస్సులను సోమవారం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు స్వయంగా బస్సును నడిపి అందరిని ఉత్సహ పరిచారు. అంతకు ముందు కంట్రోల్ రూమ్ లో డిపో మేనేజర్, సిబ్బందితో సమావేశమై డిపోలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.






## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్21):మండలంలోని బోయలపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. పత్తి వారి వివాహ వేడుక సందర్భంగా సోమవారం వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్,నాయకులు ఒంగోలు సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీజేపీ నేత అప్పి శెట్టి ఉదయ్ శంకర్

# జన్మదిన వేడుకలు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్21):భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ చాలా చురుకైన వ్యక్తి అని,భారతీయ జనతా పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమం గిద్దలూరు పట్టణములో నిర్వహిస్తూ జిల్లా,రాష్ట్ర పార్టీ నాయకత్వము దృష్టిలో ప్రత్యేక గుర్తింపు పొందడం చాలా సంతోషమన్నారు. యువత బీజేపీ లోకి రావాలని ఈ సందర్భంగా తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు,బీజేపీ నాయకులు గర్రె శ్రీధర్,బీజేపీ పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, వివిధ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని పూలమాల, శాలువాతో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.

## లబ్ది దారులకు బీసీ కార్పొరేషన్ ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి





అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్21 మండల కేంద్రం అయిన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం వెనుకబడిన కులాలు,ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అందిస్తున్న బీసీ కార్పొరేషన్ ప్రొసీడింగ్స్ కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓఆర్డీ టీ సుకుమార్ ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం తో సాదర స్వాగతం పలికారు. అనంతరం బీసీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలం లో 30 మంది బిసి లకు సబ్సిడీ బీసీ కార్పొరేషన్ లోన్స్ ఇవ్వడం జరిగిందని అందులో 19 మందికి ప్రొసీడింగ్స్ వచ్చాయని, 11మంది లబ్ధిదారులవి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వెనుక బడిన కులాలకు సబ్సిడీ ద్వారా చేయూత ను ఇచ్చి వారిని ఆర్థికంగా రాణించేందుకు కృషి చేస్తుందని అందుకే కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకునేందుకు ప్రోత్సాహం కల్పిస్తుందని వీటితో పాటు రూ.8 లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు అని బీ ఫార్మసీ చేసిన నిరుద్యోగులకు జనరిక్ మందులు దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందజేసారని తెలిపారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏస్, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి సభ్యులు కంచర్ల కాశయ్య,టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి,మాజీ జడ్పిటీసి రావి బాషాపతి రెడ్డి,యూత్ అధ్యక్షులు మేకల వెంకట్,టిడిపి వాణిజ్యవిభాగం సభ్యులు పి గోపినాథ్, ఎస్ ఏం సి చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, టిడిపి నాయకులు కాలంగి శ్రీనివాసులు, గుఱ్ఱపూసల నరసింహ,గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, నంద్యాల కాశయ్య,కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య,బూత్ కమిటీ సభ్యులు షేక్ ఖాసిం వలి,బొంబాయి వలి, జాన్, కుందురు పెద్ద సత్యనారాయణ రెడ్డి, కోటపాటి వెంకటేశ్వర రెడ్డి, కుందురు చిన్న కాశీరెడ్డి, జనసేన నాయకులు గుంటు మోషే, గంజరపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొన ఊపిరితో టెలిఫోన్ పోల్..!







- పట్టించుకొని అధికారులు.....
- ఎప్పుడు పడిపోతుందోనని ఆందోళన...
- నిత్యం రద్దిగా ఉండే ప్రదేశం... అదమరిస్తే ఆపదే....

అగ్నిన్యూస్,పొదిలి(ఏప్రిల్21): పెద్ద బస్టాండ్ సమీపంలో ఓబులశెట్టి వారి వీది వెళ్ళే మొదట్లో టెలిఫోన్ స్తంభం ఎప్పడు ఎవరిమీద పడుతుందొననీ ఆందొళన కలిగిస్తుంది.పూర్తిగా తుప్పుపట్టి పోయి కొన ఉపిరితొ కొట్టుమిట్టాడుతున్నట్లుంది.గతంలో టెలిఫోన్ కేబులు కొసం ఉపయెగించిన స్తంభాలు క్రమక్రమంగా టెలిఫోన్ వినియోగం తగ్గిపోవడంతో అధికారులు వాటి మీదా దృష్టి సారించలేదు.ఇప్పుడు వాటిపై ప్రైవేటు కేబుల్స్ తో అది నిండిపోయింది. నిత్యం రద్దిగా ఉండే ప్రదేశం కావడంతో ఎప్పుడు విరిగిపోతుందొ తెలియని ఆందొళన కలిగిస్తుంది.ఆకస్మతుగా విరిగి అనుకొని సంఘటన జరిగితే ఎవరు బాద్యత..?? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్తంభం తోలగించాలని ప్రజలు కొరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

22 మంగళవారం , ఏప్రియల్ 2025

## ఎమ్.ఎన్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన బాలినేని ప్రణీత్,ఇమ్మడి



అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 21): శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్బంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం లో గెట్ టూ గేథర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ మంత్రి, ప్రకాశం జిల్లా టైగర్ జనసేన రాష్ట్ర నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు యువనాయకుడు బాలినేని ప్రణీత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జనసేన నాయకుడు బాలినేని అభిమాని మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి ని ప్రణీత్ రెడ్డి,ఇమ్మడి కాశీనాథ్ లు కలసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఇలా సన్మానించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు,కార్యకర్తలు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....



## న్యాయవాది కృష్ణ పై దాడి ఖండిస్తూ విధుల బహిష్కరణ

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్21):గుంటూరు బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న దోన్వాన్ కృష్ణ ను గుర్రాల సుధాకర్ అనే వ్యక్తి భరణం కేసు లో న్యాయవాదిగా నియమించు కున్నాడు. అయితే 2025 ఏప్రిల్ 17 తేదీన గురువారం గిద్దలూరు కోర్టుకు హాజరై కోర్టులో పనిచేసుకొని బయటకు వెళుతుండగా గుర్రాల వసంతకుమారి, జోసఫ్ ప్రభాకర్, జయమ్మ, శ్యామ్ కుమార్ మరో ముగ్గురు వ్యక్తులు అటకాయించి లాయర్ కృష్ణను నానా బూతు మాటలు తిడుతూ అతనిపై గుర్రాల సుధాకర్, గుర్రాల పోలయ్య ల పై దాడి చేసారు. అతను వారి బారి నుండి తప్పించుకొని కోర్టులోనికి పరిగెత్తుకుంటూ వచ్చాడు. ఈ విషయం బార్ అసోసియేషన్ కు తెలియ చేయగా గిద్దలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. గిద్దలూరు టౌన్ సీఐ సురేష్ కు అనేక సార్లు ఫోన్ చేసినా కనీసం ఫోన్ తీసి మాట్లాడక పోవడం ఆశ్చర్య కరమైన విషయం అని, వాట్స్ అప్ లో కంప్లైంట్ పెట్టి మూడు రోజులు కావస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదని న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలుగుళ్ల నాగ శేషసాయన రెడ్డి మాట్లాడుతూ కక్షిదారుల హక్కుల కోసం న్యాయవాదులు కేసులు చేస్తుంటే వారి పైన దాడి చేయడం అమానవీయం అని, ఈ మధ్య కాలంలో న్యాయవాదులపైన జరుగుతున్న దాడులను ఖండించారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను పటిష్టంగా అమలు చేసినప్పుడే న్యాయవాదులకు రక్షణ ఉంటుందని చెప్పారు. ప్రధాన కార్యదర్శి ఉదయగిరి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై దాడి జరిగితే గిద్దలూరు సీఐ కనీసం ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చెయ్యక పోవడం, ఫోన్ కాల్ కనీసం తీయకపోవడం సబబు కాదని, న్యాయవాదుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యులకు గిద్దలూరు సీఐ ఏమాత్రం న్యాయం చేస్తున్నారో అర్ధం కాలేదని ఉపాధ్యక్షుడు ఉస్మాన్ షరీఫ్ అన్నారు. గుంటూరు న్యాయవాది దోన్వాన్ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసేంతవరకు విధులు బహిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చల్లగాలి పోలయ్య, సీనియర్ న్యాయవాదులు తురగా అంజనీకుమార్, మొఘల్ హాజేరాంబి, యస్. వి. చలపతి రావు, ఆనంద్, కటారు పోలిరెడ్డి ఎం.రంగారెడ్డి, ఏ.తిరుమల ప్రసాద్, బి. గిరి, బొడ్డు ప్రకాష్, దూదేకుల సిద్దయ్య, ఎమ్మె రైడర్ బాబు, సంధ్యారాణి, ఫజిల్, అదిల్, వలసాని సుధీర్, బిలావత్ రాజకుమార్ నాయక్ , వర్ర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం లకు వ్యతిరేకం – ముస్లింల నిరసన భారీ ర్యాలీ

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 21): ముస్లింల మనోభావాలు దెబ్బ తీస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో వక్ఫ బోర్డు సవరణ చట్టాన్ని ఆమోదించడం ముస్లీంలకు పూర్తి వ్యతిరేకమని, ముస్లిం మత పెద్దలు, మౌలానా హీదాయతుల్లా అన్నారువక్ఫ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం జె ఏ సి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నూరాని మజ్జీద్ నుండి ఆంధ్ర బ్యాంకువరకు భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, ముస్లీంల మనోభావాలు కాపాడాలి,వక్ఫ బోర్డు చట్టాన్ని ఉపసంహారించుకోవాలంటూ, నినాదాలు చేశారు, అంబేద్కర్ సెంటర్ లో మౌలానా హీదాయతుల్లా మాట్లాడుతూ ఎన్నో వందల ఏళ్లుగా దేశంలో ముస్లీంలకు సంబందించిన మత సంబంధమైన ఆస్తులను కోళ్లగొట్టడానికి చీకటి బిల్లును పార్లమెంటులో ఆమోదించడం, కుట్ర రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. వక్ఫ సవరణ చట్టాన్ని ఆల్ ఇండియా ముస్లీమ్ లా బోర్డు చట్ట విరుద్ధమని నొక్కి వక్కా నిచ్చిందని,వక్ఫ బోర్డులో అన్యమతస్తులను నియమించడం ఖండించిందని అన్నారు. ముస్లీం సమాజానికి చెందిన మసీద్, ఈద్గాల, ఖాభారస్థాన్, మదారసా ల వందల ఏళ్ల నాటి స్థలాలకు పత్రాలు అడగడం విద్వేషపూరితం కాదా అని ప్రశ్నించారు. అన్యమతస్తుల బోర్డు లలో ముస్లీంలను సభ్యులుగా నియమిస్తారా, దేశంలోని ముస్లీంల మూలాలను నామారూపాలు లేకుండా చేయాలని నల్లచట్టాలను అమలు చేసే కుటిల ప్రయత్నం విరమించు కోవాలని,లేకుంటే వివిధ రూపలలో పోరుడుతూనే ఉంటామని అన్నారు. అనంతరం పుల్లలచెరువు సెంటర్, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్హుస్సేన్, మౌలానా మహమ్మద్ జుబేర్, మౌలానా మమ్మద్ రఫీ, మూఫ్టి మీరవాలి, మౌలానామహమ్మద్ ఇలియాజ్, మౌలానా ఉస్మాన్, మౌలానా రహమతుల్లా, హాఫిజ్ అబ్దుల్లా, షేక్ జీలాని, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబీర్ బాషా, సయ్యద్ జబిఉల్లా,తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)